క్లుప్తంగా

సమస్యలపై పోరాటం

అర్వపల్లి : నియోజకవర్గ సమస్యలపై గ్రామ స్థాయి నుంచి పోరాటాలకు కార్యాచరణను రూపొందించినట్లు కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్ నాగరిగారి ప్రీతం చెప్పారు. శుక్రవారం జాజిరెడ్డిగూడెంలో ఇటీవల మరణించిన నర్సంగ భద్రమ్మ కుటుంబానికి రూ.5 వేలు, అనారోగ్యంతో బాధపడుతున్న నిమ్మల పాపయ్య, మెరుగు వీరమల్లుకు ఒక్కొక్కరికి రూ. 5 వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తుంగతుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ టికెట్ తనకే వస్తుందని అన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు మోర పాక సత్యం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్, దాసరి సోమయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు నోముల నరేష్ పాల్గొన్నారు.

అల్పాహారం అందజేత

సూర్యాపేట : గుంటకండ్ల సావిత్రమ్మ ట్రస్ట్ సేవల స్ఫూర్తితో ప్రభుత్వ హాస్పిటల్‌లో 365 రోజుల పాటు రోగులకు, రోగుల బంధువులకు అల్పాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని టీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, నాయకుడు మల్లు వెంకట్రామిరెడ్డి అన్నారు. సోమ నందిని పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం ప్రభుత్వ ఆస్పత్రిలో అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గండూరి కృపాకర్, సోమ ప్రవీణ్, సరిత, పారేపల్లి పూజశ్రీ, నాగరాజు, సిరి, మోత్కూరి మధు, వంగవీటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

తుంగతుర్తి: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు. శుక్రవారం తూర్పుగూడెం జెడ్పీహెచ్‌ఎస్‌ను ఆయన సందర్శించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అదే విధంగా గానుగుబండ ప్రాథమికోన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఆయన వెంట హెచ్‌ఎంలు దేవి, మురళి, ఉపాధ్యాయులు ఉన్నారు.

జాడలేని పోలీస్ వ్యవస్థ

దురాజ్‌పల్లి : జిల్లాలో పోలీస్ వ్యవస్థ జాడ లేకుండా పోయిందని, పోలీస్ వ్యవస్థ దిగజారడంతోనే అనేక అకృత్యాలు జరుగుతున్నాయని బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి సంకినేని వరుణ్‌రావు ఆరోపించారు. శుక్రవారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో బాధితులతో కలిసి ఆయన మాట్లాడారు. బాధితులు ఫిర్యాదు చేస్తే చివ్వెంల ఎస్ఐ కేసు నమోదు చేయలేదని అన్నారు. దీంతో బాధితులు కోర్టును ఆశ్రయించగా కేసు నమోదు చేయాలని ఆర్డర్ వచ్చిందని తెలిపారు. అయినా ఎస్ఐ తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఎస్పీని అడ్డం పెట్టుకొని బాధితులను ఇబ్బంది పెడుతున్న చివ్వెంల ఎస్ఐ విష్ణుమూర్తిని సస్పెండ్ చేసే వరకు పోరాటం చేస్తామన్నారు.

యూనిఫాం పంపిణీ

తిరుమలగిరి : ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని వెలిశాల కాంప్లెక్స్ హెచ్‌ఎం జి.శ్రవణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం వెలిశాల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు రెండు జతల యూనిఫాం పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సోమయ్య, ఉపాధ్యాయులు ఎల్లమ్మ పాల్గొన్నారు.

మొక్కలే జీవనాధారం

అర్వపల్లి : మొక్కలే ప్రాణకోటికి జీవనాధారమని ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్ అన్నారు. 9వ విడత హరితహారం కార్యక్రమంలో భాగంగా కుంచమర్తిలో శుక్రవారం హరితహారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రామారావు నాయక్, ఎంపీఓ ఉపేందర్‌రావు, ఏపీఓ సీహెచ్.ఉపేందర్, కార్యదర్శి రవీందర్‌రెడ్డి, టీఏ నాగమణి, దుబ్బాక యల్లంరాజు, వార్డు సభ్యులు మన్నె మౌనిక, లింగరాజు, సుహాసిని, జాని, భాగ్యమ్మ, వీరస్వామి, ఎఫ్ఏ ఎం.ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో మున్సిపల్ కార్మికుడి మృతి

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపాలిటీలో వాటర్‌మెన్‌గా పని చేస్తున్న ఓసా వెంకన్న గుండె పోటుతో గురువారం రాత్రి మృతి చెందారు. అతడి మృతదేహాన్ని వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సందర్శించి నివాళులర్పించారు. మృతుడు గత 25 ఏళ్లుగా తిరుమలగిరి గ్రామ పంచాయతీలో, మున్సిపాలిటీలో వాటర్‌మెన్‌గా పనిచేస్తున్నాడు.

సీపీఐ నాయకుల రాస్తారోకో

దురాజ్‌పల్లి : విభజన హామీలు అమలు చేయకుండా తెలంగాణలో అడుగుపెట్టే అర్హత ప్రధాని నరేంద్ర మోదీకి లేదని, ఆయన పర్యటనకు వ్యతిరేకంగా ఆందోళన నిర్వహిస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూ నంనేని సాంబశివ రావును అక్రమంగా అరెస్టు చేయడానికి నిరసనగా పట్టణంలో సీపీఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్ర మంలో సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, అనంతుల మల్లీశ్వరి, అశోక్ పాల్గొన్నారు.

సీపీఎం నాయకురాలు మృతి

అర్వపల్లి : జాజిరెడ్డిగూడేనికి చెందిన సీపీఎం సీనియర్ నాయకురాలు పిచ్చమ్మ మృతి పార్టీకి తీరనిలోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. గ్రామానికి చెందిన శిగ పిచ్చమ్మ శుక్రవారం మృతి చెందడంతో ఆమె భౌతికకాయంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మట్టిపల్లి సైదులు, వజ్జె శ్రీనివాస్, అబ్బులు, కొప్పోజు సరోజ, వెంకన్న, వినయ్, శేఖర్, అవిలయ్య ఉన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

● ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

అర్వపల్లి : నియోజకవర్గ అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ చెప్పారు. అర్వపల్లిలో శుక్రవారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో గతంలో ఎన్నడూ జరగని విధంగా రూ.6,500 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. గతంలో కక్షలతో అట్టుడికిపోయిన నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణం ఏర్పడేలా కృషి చేసినట్లు తెలిపారు. కాళేశ్వరం జలాలతో నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తున్నట్లు చెప్పారు. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు సరైన వర్షాలు లేకపోవడంతో కాళేశ్వరం జలాలతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, ఎల్‌ఎండీలను ఎత్తిపోతల ద్వారా నింపి వచ్చే నెలలో నియోజకవర్గానికి ఎస్సారెస్పీ నీటిని వదలనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్వసభ్య సమావేశంలో శాఖల వారీగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, వైస్ ఎంపీపీ మారిపెద్ది భవానిశ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, ఎంపీడీఓ కతురోజు ఉమేష్, నాయబ్ తహసీల్దార్ కంట్లమయ్య, సీనియర్ అసిస్టెంట్ నర్సింహరాజు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల మండల, నియోజకవర్గ అధికారులు పాల్గొన్నారు.



అర్వపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిశోర్

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

తిరుమలగిరి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తుంగతుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు జరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, సర్పంచ్ ఆకుల వీరయ్య, ఎంపీటీసీ సభ్యుడు పొన్నం సమతావెంకన్న, దూపటి రవీందర్, యాకూబ్‌నాయక్, స్టాలిన్, కృష్ణ, మధు, సంపత్, ఉపేంద్రాచారి, మహేష్, సంజయ్ పాల్గొన్నారు.



తిరుమలగిరిలో పార్టీలో చేరుతున్న నాయకులు

ఫీజుల దోపిడీని అరికట్టాలి

సూర్యాపేటటౌన్ : ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని, ఫీజుల నియంత్రణ చట్టం చేయాలని ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బరిగెల వెంకటేష్, జిల్లా అధ్యక్షుడు గోపగాని రవికుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని డీఈఓ కార్యాలయం ఎదుట ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో రకరకాల ఫీజుల పేర్లతో విచ్చలవిడిగా విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు తమ్మనబోయిన నరేష్, గడ్డం నాగరాజు, బండారు ప్రవీణ్, శ్రావ్య, సంధ్య, మౌనిక, రమేష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



డీఈఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థులు, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



సూర్యాపేటలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



తిరుమలగిరిలో వేడుకల్లో పాల్గొన్న నాయకులు

భానుపురి : సమాజంలోని సబ్బండ వర్గాలకు ఎక్కడ ఏ సమస్య వచ్చినా బాధితుల పక్షాన నిలబడి పోరాడుతున్న మానవతావాది మంద కృష్ణ మాదిగ అని మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ యాతాకుల రాజన్న మాదిగ అన్నారు. శుక్రవారం సూర్యాపేట మున్సిపల్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పుట్టల మల్లేష్, చింతలపాటి చిన్న శ్రీరాములు, మారేపల్లి సావిత్ర, పిడమర్తి నాగేశ్వరి, ఎర్ర వీరస్వామి, బోడ శ్రీరాములు, ములకలపల్లి రవి, బొడ్డు విజయ్ కుమార్, ములకలపల్లి మల్లేష్, దైద శ్రీను, బొజ్జ వెంకన్న, వేల్పుల సుధాకర్, భిక్షుల వెంకట్ రాములు, వేల్పుల నవీన్, సంజీవ, మదన్, చెరుకుపల్లి సతీష్, కిరణ్, కొండేటి గోపి, చింత వినయ్ బాబు, చింత సాంబయ్య, సైదులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను తిరుమలగిరిలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమయ్య, కందుకూరి శ్రీను, కొత్తగట్టు మల్లయ్య, పేరాల వీరేష్, దంతాలపల్లి సోమన్న, సైదులు, వీరన్న, ప్రభాకర్, ప్రశాంత్, వెంకన్న, సోమేశ్వర్, రామచంద్రు, అనుదీప్, వెంకట్, శ్రీను, నాగరాజు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను, మంద కృష్ణమాదిగ జన్మదిన వేడుకలను ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం నుంచి దళితుల కోసం అనేక ఉద్యమాలు చేపటిన ఘనత మంద కృష్ణకు దక్కిందన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకు జూలై మూడో వారంలో హైదరాబాద్‌లో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మల్లేపాక సాయిబాబు, కొండగడ్పుల శ్రీను, అంజయ్య, తరుణ్, గంగరాజు, వెంకన్న, సతీష్, వెంకటేష్, చింటు, సైదులు పాల్గొన్నారు.

నూతనకల్ : మండల పరిధిలోని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గంగాధరి లక్ష్మీకాంత్, మధు, రవి, రమేష్, మనోజ్, యాకయ్య, ఉపేందర్ పాల్గొన్నారు.

మోదీ సభను జయప్రదం చేయాలి



తిరుమలగిరిలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యారెడ్డి



దురాజ్‌పల్లి : సూర్యాపేటలో మాట్లాడుతున్న సంకినేని వెంకటేశ్వర్‌రావు

తిరుమలగిరి : వరంగల్‌లో శనివారం జరిగే ప్రధాని నరేంద్రమోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యారెడ్డి కోరారు. శుక్రవారం తిరుమలగిరిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రధాని వరంగల్‌లో రూ.5500 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. భారతీయ జనతా పార్టీ రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య, యశ్వంత్, కాప రవికుమార్, ధీన్‌దయాళ్, ఎం.యాదగిరి, బంగారు స్వామి, మూల వెంకట్‌రెడ్డి, కొండా సోమయ్య, సోమిరెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

దురాజ్‌పల్లి : వరంగల్‌లో శనివారం జరిగే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించే రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వల్ల 5వేల మందికి ఉద్యోగ అవకాశాలు దక్కుతాయన్నారు. బీఆర్‌ఎస్‌కు బీజేపీ బీ టీం అని కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి

మద్దిరాల : వరంగల్‌లో శనివారం నిర్వహించే బీజేపీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు భూతం సాగర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మాట్లాడారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు జలగం అచ్చయ్య గౌడ్, వంగూరి రమేష్, బొమ్మెర వెంకన్న, బీసు చిన్న వీరన్న, పెద్ద వీరన్న, విక్రమచారి తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : వరంగల్‌లో శనివారం జరిగే ప్రధాని నరేంద్రమోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబా కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రధాని మోదీ వరంగల్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. ఆయనతో పాటు బీజేపీ నాయకులు గాజుల మహేందర్, నరేష్, లక్ష్మణ్, మధు, నాగరాజు, శ్రీకాంత్, నవీన్ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

తిరుమలగిరి : ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం తిరుమలగిరి జెడ్పీహెచ్‌ఎస్‌లో మండల స్థాయిలో నిర్వహించిన పోటీల్లో జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన జెల్లా గ్రేసి ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ నెల 10న సూర్యాపేటలో జరిగే జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైంది. ద్వితీయ బహుమతి వెలిశాల పాఠశాలకు చెందిన సాత్విక, తృతీయ బహుమతి కేజీబీవీకి చెందిన ఎల్లా గెలుపొందారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అశోక్‌రెడ్డి, ఉపాధ్యాయులు జానయ్య, ఉపేందర్, సీఆర్పీలు సత్యనారాయణ, సోమేష్ పాల్గొన్నారు.

10న కలెక్టరేట్ ఎదుట ధర్నా

పెన్‌పహాడ్ : గీత కార్మికుల హక్కుల సాధన కోసం పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎల్గూరి గోవిందు, మడ్డి అంజిబాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మాట్లాడారు. ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ఈ నెల 10న కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అబ్బగాని భిక్షం, కృష్ణ, కాశయ్య, సైదులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె



చివ్వెంల : గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలుపుతున్న సీఐటీయూ నాయకులు



తిరుమలగిరిలో సమ్మె చేస్తున్న జీపీ కార్మికులు



అర్వపల్లిలో..

చివ్వెంల : గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. చివ్వెంల మండల పరిషత్ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు శుక్రవారం ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వేల్పుల వెంకన్న, భిక్షం, సాగర్, శ్రీను, వెంకన్న, పూలమ్మ, రాంబాబు, కృష్ణ, మంగ్యా, తిర్పతమ్మ, ఉప్పలయ్య, వీరమ్మ, ఈదయ్య పాల్గొన్నారు.

తిరుమలగిరి : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట కార్మికులు రెండవరోజు సమ్మెలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బక్కయ్య, నాగయ్య, శోభ, మహేష్, నాగన్న, సైదులు, రాజు, యాకయ్య, గౌరయ్య, ప్రసాద్, రమేష్ పాల్గొన్నారు.

నూతనకల్ : గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని సీపీఎం మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి కోరారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెకు శుక్రవారం ఆయన సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బత్తుల తిరుమలేష్, సోమయ్య, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం రెండో రోజుకు చేరింది. అర్వపల్లిలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు వజ్జె సైదయ్య సమ్మెకు మద్దతు తెలిపారు. మండల పరిషత్ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే కిశోర్‌కు వినతిపత్రం అందజేసినట్లు కార్మికులు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు జీడి కృష్ణ, కన్నెబోయిన శ్రీశైలం, గుగులోతు నాగులునాయక్, చెరుకు శంకర్, యాకూబ్, ప్రవీణ్, బాషామియా, మహంకాళి యుగంధర్, కార్మికులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జీపీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట రెండో రోజు నిరవధిక సమ్మెలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నర్సయ్య, ఎల్లమ్మ, సత్తెమ్మ, వెంకన్న, మట్టయ్య, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : పలు డిమాండ్ల సాధన కోసం గ్రామ పంచాయితీ కార్మికుల ఆధ్వర్యంలో చేపడుతున్న సమ్మె శుక్రవారం రెండవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం ఎదుట దీక్షలో కూర్చున్నారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు బండారు సైదులు, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు పీటర్, పిడమర్తి ప్రసాద్, పవన్‌కళ్యాణ్, ఎండీ షఫీ, గడ్డం సంధ్య, ఆరెంపుల సోమమ్మ తదితరులు ఉన్నారు.

క్రీడలతో యువతలో ఆత్మవిశ్వాసం



అనంతారంలో క్రీడలు ప్రారంభిస్తున్న వేమన్‌రెడ్డి

పెన్‌పహాడ్ : క్రీడలతో యువతలో ఆత్మవిశ్వాసం, జీవన నైపుణ్యాలు పెంపొందుతాయని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి తనయుడు వేమన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అనంతారం, భక్తాళాపురం, మహ్మదాపురం, మాచారం, చీదెళ్ల, తంగెళ్లగూడెం, పొట్లపహాడ్, రంగయ్యగూడెం, ధర్మాపురం, మేగ్యాతండా తదితర గ్రామాల్లో జీజేఆర్ కప్ ఆటల పోటీలను ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ యువతను ప్రోత్సహించేందుకు క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య, పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వావిళ్ల రమేష్‌గౌడ్, సర్పంచ్‌లు బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కొండేటి రజిని, నెమ్మాది నగేష్, నాగమ్మ, రామినేని పుష్పావతి, తొగరు కళావతి, బాదె ఈశ్వరమ్మ, మండలి మల్లయ్య, ధనియాకుల కోటమ్మ, బొల్లక సైదమ్మ, ఎంపీటీసీ మామిడి రేవతిపరందాములు, కట్ల నాగార్జున, జుట్టుకొండ గణేష్, దంతాల వెంకన్న, నర్సింగ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు కేసులతో రాహుల్ గాంధీపై అనర్హత



సూర్యాపేటలో రాస్తారోకో చేస్తున్న నాయకులు



తిరుమలగిరిలో ప్రధాని దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

భానుపురి : దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తప్పుడు కేసులతో అనర్హత వేటు వేసిందని టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు అన్నారు. పరువు నష్టం కేసులో రాహుల్‌గాంధీపై విధించిన అనర్హత వేటుపై శుక్రవారం గుజరాత్ హైకోర్టు స్టే ఇవ్వడానికి నిరాకరించిన నేపథ్యంలో పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్రంలోని నరేంద్రమోదీ నిరంకుశ పాలనకు ప్రజలు రాబోయే ఎన్నికల్లో చరమగీతం పాడతారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజద్ అలీ, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కుమ్మరికుంట్ల వేణుగోపాల్, నాగుల వాసు పాల్గొన్నారు.

ప్రధాని దిష్టి బొమ్మ దహనం

తిరుమలగిరి : ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి విధించిన శిక్షపై స్టే ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించినందుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం తిరుమలగిరిలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం న్యాయ వ్యవస్థలను తమ గుప్పిట్లో పెట్టుకొని నియంతృత్వ పాలన కొనసాగిస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు అంబేద్కర్, పేరాల వీరేష్, ఎండీ.హఫీజ్, జమ్మిలాల్, భాస్కర్, ప్రేమ్‌ప్రసాద్, సుధాకర్, అబ్బాస్, నర్సింహ, వంశీ, రాకేష్, కళ్యాణ్, ఉపేందర్, విజయ్, యశ్వంత్, వెంకట్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై కళాజాతా

తుంగతుర్తి : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలంగాణ సంస్కృతిక సారథి జిల్లా కోఆర్డినేటర్ వేముల నరేష్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మంచతండాలో తెలంగాణ సంస్కృతిక సారథి బృందం ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. హరితహారం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి సభ్యులు గంట భిక్షపతి, మాగి శంకర్, వేముల శ్రవణ్, ఈర్ల సాయి, పల్స నిర్మల, సిరిపంగి రాధ, నెమ్మాది స్రవంతి, ఇందిర, ప్రియదర్శిని, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు తీసుకోవాలి

అర్వపల్లి : వర్షాకాలం దృష్ట్యా గ్రామాల్లో ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా ప్రజలు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు కోరారు. శుక్రవారం సూర్యనాయక్‌తండాలో తెలంగాణకు హరితహారం, సీజనల్ వ్యాధులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పాక ఉపేందర్, పల్లెల రాము, లక్ష్మణ్, గజ్జి మంజుల, కుందమళ్ల నాగలక్ష్మి, పోతరాజు శిరీష, మల్లెపాక ప్రియాంక పాల్గొన్నారు.



అర్వపల్లి : సూర్యనాయక్‌తండాలో పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కళాకారులు

షీ టీమ్స్‌పై అవగాహన

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్ఎస్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు షీ టీమ్స్‌పై పోలీసులు అవగాహన కల్పించారు. షీటీమ్స్, మహిళల భద్రత, 100 డయల్, సోషల్ మీడియా, ఓటీపీ ఫ్రాడ్స్, సైబర్ నేరాలు తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ జాఫర్, యల్లారెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ సకాలంలో అందించాలి

నాగారం : సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) మిల్లర్లు వెంటనే ప్రభుత్వానికి బియ్యం అందించాలని తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం నాగారంబంగ్లాలో ఉన్న వాసవి, పస్తాలలోని భవాని రైస్ మిల్లులను సందర్శించి మాట్లాడారు. మిల్లర్లు రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని బియ్యం రూపంలోకి మార్చి ప్రభుత్వానికి అందించడంలో జాప్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ధాన్యం నిల్వలను పరిశీలించి, ప్రభుత్వానికి నివేదిక అందించనున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయాలు

తిరుమలగిరి : జలాల్‌పురం స్టేజీ సమీపంలో శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళకు తీవ్రగాయాలయ్యాయి. తిరుమలగిరి నుంచి ఆటో ప్రయాణికులతో తొర్రూర్ వెళ్తుండగా జలాల్‌పురం స్టేజీ వద్ద గేదెలు అడ్డు రావడంతో డ్రైవర్ సడన్ బ్రేక్ వేశాడు. దీంతో ఆటో అదుపు తప్పి బోల్తాపడింది. ఆటోలో ప్రయాణిస్తున్న మహిళకు తీవ్రగాయాలు కావడంతో 108వాహనంలో తొర్రూర్ హాస్పిటల్‌కు తరలించారు.

ఆర్థికసాయం అందజేత

నాగారం : మాచిరెడ్డిపల్లికి చెందిన ఈదుల మల్లయ్య ఇటీవల మృతి చెందాడు. ఈ సందర్భంగా తాపీ మేస్త్రీ యూనియన్ నాయకులు శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ.6,000 ఆర్థికసాయం అందజేశారు.

కలెక్టరేట్ ఎదుట భవన నిర్మాణ కార్మికుల ధర్నా

దురాజ్‌పల్లి : భవన, ఇతర నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ అనుబంధ సంఘం, భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ఎదుట మహాధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అనంతల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి యలక సోమయ్యగౌడ్ మాట్లాడుతూ వెల్ఫేర్ బోర్డులో రూ.1800 కోట్లు కార్మికుల కోసం ఖర్చు చేయాలన్నారు. 60 సంవత్సరాలు నిండిన ప్రతి భవన నిర్మాణ కార్మికునికి వెల్ఫేర్ బోర్డు నిధుల నుంచి రూ.5వేల పింఛన్ ఇవ్వాలన్నారు. డబుల్ బెడ్రూం ఇళ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, లకావత్ బాలాజీ నాయక్, సుజాత, సోమపంగు రేణుక పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న భవన, ఇతర నిర్మాణ కార్మికులు

సంక్షిప్తంగా..

చెట్టు కొమ్మలు నరికిన వారికి జరిమానా

సూర్యాపేట : పట్టణంలో ప్రారంభించనున్న మాంగళ్య షాపింగ్ మాల్ యాజమాన్యం షాపు ఎదుట ఉన్న చెట్టు కొమ్మలు కొట్టివేశారు. దీంతో వారికి శుక్రవారం మున్సిపల్ కమిషనర్ పి. రామానుజులరెడ్డి ఆదేశాల మేరకు రూ. 20వేల పెనాల్టీ విధించినట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు.

బీఎస్పీ నియోజకవర్గ కోశాధికారిగా భరత్

మద్దిరాల : బీఎస్పీ నియోజకవర్గ కోశాధికారిగా మద్దిరాల మండల పరిధిలోని గోరెంట్ల గ్రామానికి చెందిన కొమ్ము భరత్‌ను శుక్రవారం ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దండోలు తిరుపత్తయ్య ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పీవైఎల్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా నాగయ్య

ఆత్మకూరు (ఎస్) : ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) రాష్ట్ర కమిటీ సభ్యుడిగా తుమ్మలపెన్‌పహాడ్‌కు చెందిన నల్గొండ నాగయ్య ఎన్నికయ్యారు. ఇల్లందు పట్టణంలో జరిగిన సంఘం రాష్ట్ర మహాసభల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా నరేష్

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా నోముల నరేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఎలమకంటి యాదగిరిగౌడ్, బండారి గిరిబాబు, ప్రధాన కార్యదర్శిగా వల్లాల చినకోటియాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఓర్సు నరేష్, సోషల్‌మీడియా కన్వీనర్‌గా మండల ప్రవీణ్, కోశాధికారిగా కర్కాని నాగరాజు ఎన్నికయ్యారు.

రైతుబంధు కోఆర్డినేటర్‌గా యాదగిరిగౌడ్

నాగారం : వర్ధమానుకోట రైతుబంధు సమితి కోఆర్డినేటర్‌గా చిత్తలూరి యాదగిరిగౌడ్ శుక్రవారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా యాదగిరిగౌడ్ తిరుమలగిరిలో ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌ను కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు.